

# రంజన్ మరియు బీమాతో అతని భేటీ

వినియోగదారుల విద్యాభ్యాస క్రమావళి

Telugu

# విషయ సూచిక


| విషయ సూచిక | పేజీలు |
|---|---|
| ఇన్స్యూరెన్స్ ఓంబడ్స్‌మన్‌ని రంజన్ కనుగొనుట | 1 |
| మోటర్ బీమా కొరకు రంజన్ ఆగటం | 2 |
| రంజన్ యూలిప్ గురించి మరింత తెలుసుకోవడం | 3 |
| రంజన్ నిజాయితీగా వ్యవహరించడం ఉత్తమ మార్గమని తెలుసుకోవటం | 4 |
| రంజన్ అండర్ ఇన్స్యూరెన్స్ ను అర్థంచేసుకోవడం | 5 |
| రంజన్ ఇప్పుడు తన ఆరోగ్య బీమా పాలసీని బదిలీ చేసుకోగలడు. | 6 |
| రంజన్ ఫ్రీలుక్ పీరియడ్ గురించి తెలుసుకోవడం | 7 |
| రంజన్ ప్రపోజల్ ఫారంను నింపడం | 8 |
| రంజన్ లైసెన్సుగల మధ్యవర్తుల గురించి తెలుసుకోవడం | 9 |
| రంజన్ సర్వేయర్ల గురించి తెలుసుకోవడం | 10 |
| రంజన్ టెక్ సావి కావడం | 11 |
| రంజన్ నగదు రహిత సేవల గురించి తెలుసుకోవడం | 12 |




Bima Bemisaal
irda
బీమా ఓంబడ్స్‌మన్ ని రంజన్ కనుగొనుట
రంజన్ ఇంకా అతని కుటుంబం గత 7 సంవత్సరాలుగా ఓ ఆరోగ్య బీమా పాలసీని కలిగి ఉంది, వారు ఇప్పటివరకు ఎటువంటి క్లెయిమ్ చేయలేదు.
అయితే 60 సంవత్సరాల వయసున్న,రిటైర్డ్ పెన్షనర్ అయిన రంజన్ తండ్రికి ఇప్పుడు క్యాటరాక్ట్ ఆపరేషన్ అవసరమయ్యింది.అంచనా వ్యయం రూ!! 40,000 కు గాను థర్డ్ పార్టీ అడ్మినిస్ట్రేషన్‌కు నగదు రహిత సదుపాయం కోసం పెట్టుకున్న అభ్యర్ధన రూ!! 20,000 కు మాత్రమ్మే పరిమితం చేయబడింది.
మిస్టర్ శర్మా నేను అంచనా వ్యయం రూ. 40,000 కు అవసరమైన డాక్యుమెంట్లను సమర్పించినా కూడా ఎందుకు నగదురహిత సౌకర్యం కేవలం రూ. 20,000 కు మాత్రమే అనుమతిచ్చారు.
దయచేసి ఓ నిముషం ఆగండి.
మిస్టర్ రంజన్ మీ పాలసీలో క్యాటరాక్ట్ శస్త్రచికిత్స కొరకు సబ్ లిమిట్ రూ!! 20,000 మాత్రమే, అందువల్ల మీ క్లెయిమ్‌ను అంతకే పరిమితం చేసాం.
అయితే పాలసీ డాక్యుమెంట్‌లో ఆ విషయం పేర్కొనబడలేదు.
నన్ను క్షమించండి సర్ ప్రస్తుతం అమలులో ఉన్న నియమాలు ఇవే.
నిరాశచెందిన రంజన్ తన స్నేహితుడ్ని సంప్రదించాడు. మోహన్ ఇదివరకు బీమా కంపెనీలతో లావాదేవీలు జరిపాడు.
నా పాలసీ డాక్యుమెంట్‌లో ఆ క్లాజు ఎక్కడా లేదు. అలాంటి సబ్ – లిమిట్ గురించి నాకు ఏమాత్రం తెలీదు. బిల్లుల్ని సమర్పించిన మీదట బీమాకంపెని రూ. 20,000 ని తిరిగి చెల్లిస్తుందని నేను అనుకున్నాను.
విను. ముందు బీమా కంపెని యొక్క ఫిర్యాదు విభాగంలో ఒక ఫిర్యాదుని నమోదు చేయి. 30 రోజుల్లో వారి నుండి నీకు ఏ సమాధానం రాకపోతే అప్పుడు ఇన్స్యూరెన్స్ ఓంబడ్స్‌మెన్‌ని సంప్రదించు.
రంజన్ ఇన్స్యూరెన్స్ వారిని కలిసాడు,అయినా కంపెని తన నిర్ణయాన్ని మార్చుకోలేదు.అప్పుడు అతను ఇన్స్యూరెన్స్ ఓంబడ్స్‌మన్‌ని కలిసాడు,రంజన్ యొక్క పాలసీ లో ఆ క్లాజు పొందుపర్చబడలేదని అతను గుర్తించాడు.రంజన్ పాలసీ అధిక మొత్తానికి బీమాచేయబడి ఉన్నందున మరియు క్యాట్టరాక్ట్ సర్జరీ కోసం అయ్యే ఖర్చుకు ఎటువంటి పరిమితి ఉన్నట్లు అతనికి తెలియపర్చనందున,మొత్తం సొమ్ము రూ !! 40,000 లను రంజన్ పొందగలడని ఇన్సూరెన్స్ ఓంబడ్స్‌మన్ నిర్ధారించాడు.
గుర్తుంచుకోండి.ఇన్స్యూరెన్స్ ఓం బడ్స్‌మన్ ఇటువంటి ఫిర్యాదులను అందుకుని పరిష్కారాన్ని సూచిస్తుంది.ఇన్స్యూరెన్స్ ఓంబడ్స్‌మన్ గురించి మరింత సమాచారాన్ని మీరు www.gbic.co.in లేదా www.irda.gov.in నుండి పొందగలరు.


Bima Bemisaal


# మోటర్ బీమా కొరకు రంజన్ ఆగటం.


రంజన్ ఒక జాగ్రత్తగల ఇంకా నిబంధనల్ని అనుసరించే డ్రైవర్. ఈ ఉదయం ఎప్పట్లానే విధులకి హాజరయ్యాడు. అతను ఆఫీసుకి వెళ్ళే సందు మలుపు తిప్పుతున్నంతలో నిర్లక్ష్యంగా బైక్ నడుపుతున్న ఓ వ్యక్తి అడ్డంగా వచ్చాడు. అదృష్టంకొద్దీ రంజన్ సమయస్ఫూర్తితో సమయానికి బ్రేకు వేసి ప్రమాదం జరగకుండా కాపాడాడు. ఒకవేళ ప్రమాదం జరిగి నష్టం వాటిల్లి ఉంటే, పరిహారం తనకెలా లభించేదని ఆశ్చర్యపోయాడు. తన బీమా పాలసీ ఎక్కడుంది. అది వర్తిస్తుందా? తన పేపర్లన్నిటిని తిరిగేసాడు కాని మోటర్ ఇన్స్యూరెన్స్ పాలసీ ఏదీ అతనికి లభించలేదు.









Bima Bemisaal
రంజన్ యూలిప్ గురించి మరింత తెలుసుకోవడం.
రంజన్ తను ఈ మధ్యే చూసిన ఓ ఇంటిని కొనడానికి తనకు డబ్బు అవసరమన్న విషయాన్ని గుర్తించాడు. తన ఆస్తులన్నిటిని సమీకరించుకున్నప్పుడు, ఇన్స్యూరెన్స్ కంపెని యొక్క యూనిట్ లింక్డ్ పాలసీ (యులిప్) తనవద్ద ఉన్నట్లు గుర్తించాడు. దాన్ని తిరిగి ఇచ్చి తన డబ్బును వాపసు తీసుకోవాలనుకున్నాడు. అతను బీమా కంపెనికి ఆ విషయాన్ని రాసి వారిని కలిసాడు.
మిస్టర్ శర్మా, నేను 2 సంవత్సరాల క్రితం తీసుకున్న యూనిట్ లింక్డ్ పాలసీని మీకు ఇచ్చివేసి నా డబ్బును తీసుకోవాలనుకుంటున్నాను.
మిస్టర్ రంజన్, కాని మూడు సంవత్సరాలు పూర్తి కాకుండా మీరు మీ పాలసీని వదులుకోలేరు.
కాని ... నాకు ఈ విషయం గురించి తెలియదు. ఈ వివరాలన్నిటిని మీరు నాకు వివరించినట్టుగా గుర్తులేదు.
నేను మీకు ఆ విషయాల్ని వివరించాను,మీకు నేనిచ్చే సలహా ఏంటంటే మీ పాలసీని వదులుకోకండి.
రంజన్ బీమా గురించి తెలిసిన తన స్నేహితుడు మోహన్‌ని కలిసాడు.
మోహన్ నేను రెండు సంవత్సరాల క్రితం కొన్న యులిప్ ను తిరిగి ఇచ్చివేసి దాన్ని వదులుకోవాలనుకుంటున్నాను, అయితే బీమా కంపెని దానికి ఒప్పుకోవడంలేదు.
అవును రంజన్ నువ్వు పాలసీ తీసుకున్న సమయంలో లాక్ – ఇన్ పిరియడ్ 3 సంవత్సరాలుగా ఉండేది. లాక్ – ఇన్ పిరియడ్ లో నువ్వు నీ పాలసిని వదులుకోలేవు. ఒకవేళ నువ్వు వదులుకున్నా ఆ డబ్బు లాక్ ఇన్ పిరియడ్ పూర్తి అయ్యాక మాత్రమే ఇవ్వబడుతుంది. నిజానికి రంజన్, 2010 జులై తర్వాత అమ్మబడ్డ యులిప్ లకు ఇన్స్యూరెన్స్ రెగ్యులేటర్ ఐఆర్‌డిఏ, 5 ఏళ్ళ లాక్ ఇన్ కాలపరిమితిని తప్పనిసరి చేసింది.
ఓ ! నాకు లాక్ – ఇన్ కాలపరిమితి గురించి తెలియదు. నేను నా పాలసీని చదవలేదు.
రంజన్, లాక్–ఇన్ కాలపరిమితి, మినహాయించబడ్డ వివిధ రకాల చార్జీల వివరాలు, ప్రీమియం చెల్లింపు నిబంధనలు, నామినేషన్ సౌకర్యం మొదలైన అంశాల గురించి తెలుసుకోవడానికి మీరు మీ పాలసీని క్షుణ్ణంగా చదవాలి. గుర్తుంచుకోండి భవిష్యత్తులో ఏజంటుని ఇంకా కంపెనినీ ఈ విషయాల గురించి మరియు ఇతర ముఖ్యమైన అంశాల గురించి ప్రశ్నించడం చాలా ముఖ్యం.
యూలిప్‌ని కొనే ముందు సరండర్ చార్జీలు ఖచ్చితంగా ఎంత శాతం ఉన్నాయో తెలుసుకోండి. ఇంకా అన్ని చార్జీలు కలిపి ఎంతవుతుందో తెలుసుకుని తక్కువ చార్జీలున్న ఉత్పాదనను కొనాలి.


Bima Bemisaal
irda
రంజన్ నిజాయితీగా వ్యవహరించడం ఉత్తమ మార్గమని తెలుసుకున్నాడు.
రంజన్ తల్లిదండ్రులకు వయస్సు పైబడటం వల్ల వారు తరచూ ఆసుపత్రి పాలవ్వడం అతన్ని బాధిస్తోంది. ప్రతి సంవత్సరం అతని ఖర్చుల్లో సింహ భాగం వైద్య ఖర్చులే ఉంటున్నాయి. అతను ఆ బిల్లుల్ని ఎలాగోలా కట్టగలుగుతున్నాడు? ఓ XYZ బీమా కంపెనీ తమ ఆరోగ్య బీమా పాలసీని కొనమని ప్రజలను అభ్యర్థించే ఓ ప్రకటనను రంజన్ చూసాడు. అతని ఉత్సాహాన్ని చూసిన సేల్స్ సిబ్బంది చాలా సంతోషించారు ఇంకా మరో పాలసీ అమ్మేందుకు ఉత్సాహపడ్డారు.
సర్, ఇవి ప్రపోజల్ ఫారాలు,ఈ ఫారాలు తీవ్రమైన అనారోగ్య చరిత్ర ఉంటే వైద్య పరీక్షలకై ఇంకా ఇన్సూరెన్స్ ఉత్పాదన యొక్క ప్రాస్పెక్టస్ ఇందులో ఉంటాయి.
రంజన్ విస్తృతమైన మెడికల్ రిపోర్టు ఫారాలను చదివాడు. తన తల్లిదండ్రులకున్న తీవ్రమైన అనారోగ్య సమస్యను తెలియచేస్తే, వారికి ఉన్న అనేక రోగాలకు వెంటనే కవరేజి పొందలేరు ఇంకా ప్రాస్పెక్లస్‌లో వివరించిన విధంగా కవరేజిని పొందడానికి వారు నాలుగు ఏళ్ళు ఎదురుచూడాలి. అది అతనికి ఉపయోగపడదు. అన్నింటికి మించి ఖర్చులను భరించడానికి బీమాకంపెనీ సుముఖంగా ఉన్నప్పటికీ ఇంతటి విస్తృతమైన వైద్య పరీక్షలన్నిటిని ఎవరు చేయించుకుంటారు?
మా తల్లిదండ్రులు అరవైలలో ఉన్నారనడంలో సందేహమేంలేదు, అయితే వారు సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్నారు.
వారికి తీవ్రమైన అనార్యో చరిత్ర ఏదీ లేనట్లైతే,మీరు ప్రపోజల్ ఫారంలో పెర్కొనవచ్చు. ఇంకా వారు ఏ విధమైన వైద్య పరిక్షలను చేయించుకోనక్కర్లేదు.
అవును నేను ముందు జాగ్రత్తచర్యగా మాత్రమే వారికి ఆరోగ్య బీమా కల్పించాలని నిర్ణయించుకున్నాను.
అది చాలా మంచి విషయం... అది భవిష్యత్తులో సహాయపడ్తుంది.
వారిద్దరూ సంపూర్ణ ఆరోగ్యవంతులని తెలుపుతూ ప్రపోజల్ ఫారాలను నింపారు. పూర్వపు అనారోగ్య చరిత్ర ఏమీ రాయలేదు. దురదృష్టంకొద్దీ రంజన్ తల్లి ఆ తర్వాత రెండు నెలల్లో గుండె సంబంధ సమస్యతో ఆసుపత్రి పాలయ్యింది. నగదు రహిత సౌలభ్యం కొరకు రంజన్ బీమా యొక్క తృతీయ పక్ష పాలకునికి (టిపిఎ) ధరఖాస్తు చేసుకున్నాడు. ఆ రుగ్మత ప్రీ ఎగ్జిస్టింగ్ డిసీజ్ (పిఇడి) గా పరిగణించబడటం వల్ల (టిపిఎ) ద్వారా తిరస్కరించబడిందని తెలుసుకుని అతను దిగ్భ్రాంతిచెందాడు.
దేని ఆధారంగా దీన్ని తిరస్కరించాడు? మీరు ప్రపోజల్ ఫారాలను చూడలేదా? ఆమెకు ఏ రుగ్మత లేదని ఇంకా ఆమె సంపూర్ణ ఆరోగ్యంతో ఉందని దాన్లో స్పష్టంగా పేర్కొనబడింది.
కాని సర్, ఆమెకు గుండెకు సంబంధించిన సమస్య ఉందని తెలుస్తోంది ఇంకా ఆమెకు స్టంట్ వేయబడింది కూడా. అది మా పరిశోధనలో స్పష్టంగా తెలిసింది.
రంజన్, మీరు నిజాయితీగా ఎందుకు మాట్లాడటం లేదు. నిజాల్ని దాచిపెట్టి తప్పించుకోగలరని మీరు ఎలా ఆలోచించారు? వారికి ముందుగానే ఆరోగ్య బీమా ఎందుకు ప్లాన్ చేయలేదన్నది నాకు ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. ఇప్పుడు చూడండి మీరే నష్టపోయారు. భవిష్యత్తు కవరేజిని కూడా ఈ కంపెని రద్దుచేసింది.
నాకు సిగ్గుగా ఉండి... ఇలాంటిది మళ్ళీ జరగకుండా చూస్తాను. ఎప్పటిలాగానే మోహన్ మీ సలహాకు . దన్యవాదాలు.
సంబంధిత సమాచారాన్నంతా ఇస్తూ, ప్రపోజల్ ఫారంను నిజాయితీగా నింపాలని గుర్తుంచుకోండి. మీరు యుక్తవయసులోనే ఇంకా సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్నప్పుడే ఆరోగ్య బీమా తీసుకోవడం తప్పనిసరి.

# రంజన్ అండర్ ఇన్స్యూరెన్స్ ను అర్థంచేసుకోవడం

రంజన్ తనకు, తన కుటుంబానికి ఇన్స్యూరెన్స్ ద్వారా రక్షణ పొందడంలో మరింత తెలివిగా ఆలోచిస్తున్నాడు.మరణం,అంగవైకల్యం ఇంకా అనారోగ్యాల నుండి అత్యధిక రక్షణ కలిగిఉన్న ఇతను,ఇల్లు మరియు కఠినమైన ప్రణాళిక ద్వారా ఆర్జించిన ఆస్తులకు అగ్నిప్రమాదాలు, వరదలు ఇంకా ఉప్పెనల నుండి రక్షణ పొందాలనుకున్నాడు.అతని ఏజంట్ తెలివైనవాడు, సమర్థుడు ఇంకా అతని ఆస్తిని లెక్కించిన మీదట వాటికి విలువ కట్టమని అతనికి సలహా ఇచ్చాడు.









రంజన్ తొందరపాటుగా తన ఏజెంటుని మార్చేసాడు, వినియోగదారునికి దీర్ఘకాలం సేవలందించే దృక్పథం లేని మరో ఏజెంట్, తక్షణ కమీషన్ కొరకు రంజన్ అవసరాలపై దృష్టిసారించాడు. రూ. 15,00,000 విలువచేసే రంజన్ ఇంటిని కేవలం రూ. 5,00,000 మార్కెట్ విలువకే బీమా చేసుకున్నాడు. సాంకేతికంగా చెప్పాలంటే విలువలో 2/3 వంతుకే ఆస్థి అండర్ ఇన్స్యూరెన్స్ చేయబడింది.

అదృష్టం కలిసిరాక రంజన్ ఉండే నగరంలో ఓ కాళరాత్రి ప్రకృతి విలయతాండవం చేసింది వరద ముంచెత్తింది.

రంజన్ తన ఇంటిలోని సింహభాగం ఇంకా వస్తువులు ధ్వంసం అయ్యాయని మిస్టర్ ఎక్స్ (ఇన్స్యూరెన్స్ ఏజెంట్ ) కి చెప్పాడు. దాని అంచనా 2 లక్షలు.జరిగిన నష్టాన్ని ఇన్స్యూరెన్స్ కంపెని వేగంగా ఇంకా ఖచ్చితంగా సర్వే చేయించింది.జరిగిన నష్టం రూ. 1,50,000 గా నిర్ధారించారు. అయితే రంజన్ భారీగా అండర్ ఇన్స్యూరెన్స్ చేయడం వల్ల క్లెయిమ్ రూ. 50,000 కూ మాత్రమే వచ్చింది. రంజన్ నిర్ఘాంతపోయాడు.






మొదటి ఏజెంట్ చెప్పిన విషయం రంజన్ కి హఠాత్తుగా గుర్తొచ్చింది.తను అతని సలహా పాటించి ఉండి ఉంటే,ఈ రోజు అతనికి ఈ పరిస్థితి ఎదురయ్యేదికాదు.





Bima Bemisaal
రంజన్ ఇప్పుడు తన ఆరోగ్య బీమా పాలసీని బదిలీ చేసుకోగలడు.
తన ఆరోగ్య బీమా పాలసీకి XYZ ఇన్స్యూరెన్స్ కంపెని ఇచ్చే సేవలతో రంజన్ అసంతృప్తిగా ఉన్నాడు, అయితే పాలసీలో పేర్కొనబడ్డ లాభాలన్నీ పోతాయన్న భయంతో ఆ పాలసీనే అంటి పెట్టుకుని ఉన్నాడు. ఏదిఏమైనప్పటికీ ఈ బీమా కంపెనీ పనితనంతో విసిగిపోయాడు. ఓ సాయంత్రం తన స్నేహితుడు మోహన్ తో కాఫీ తాగుతూ ఈ విషయాన్ని మొరపెట్టుకున్నాడు.
మోహన్ నా ఆరోగ్యబీమా పాలసి XYZ బీమా కంపెనీలో ఇరుక్కుపోయి వారి సేవా ప్రమాణాలు ప్రతి ఏడాదికి దిగజారిపోతున్నాయి.
సంతృప్తి చెందనప్పుడు ఆ ఇన్స్యూరెన్స్ కంపెనీనే ఎందుకు కొనసాగిస్తావు? నీ ఆరోగ్యబీమా పాలసీని ఇప్పుడు బదిలీచేయవచ్చని తెలుసా ?
అంటే నువ్వు చెప్పేది నా పాత పాలసీని మరో కొత్త కంపెనికి మార్చుకోవచ్చా ?
అవును ! నీ పాలసీ పోర్టబుల్ అని చెప్పానంటే దానర్థం మీరు ఒక దాన్నుండి మరో కంపెనికి లేదా ఒక ప్లాన్ నుండి మరోదానికి మారాలనుకుంటే ప్రస్తుత పరిస్థితుల్లో పొందిన లాభాన్నంతటిని మీరు ఎంచుకున్న దానికి బదిలీ చేయవచ్చు. అయితే మీ మునుపటి పాలసీ నిరంతరాయంగా పునరుద్ధరించినదై ఉండాలి.
పాలసీలో బ్రేక్ ఎప్పుడు ఏర్పడుతుంది?
ప్రస్తుతమున్న పాలసీని బదిలీ చేయాలనుకున్నప్పుడు ఆ పాలసీ యొక్క బకాయి ప్రీమియంను పునరుద్దరణ తేదీ లోగా చెల్లించనట్లైతే ఆ పాలసీకి అంతరాయం (బ్రేక్) కలుగుతుంది. మీరు మీ పాలసీని బదిలి చేయాలనుకుంటే మీ ప్రస్తుత పాలసీ యొక్క ప్రీమియం పునరుద్దరణ గడువు తేదీకి కనీసం 45 రోజుల ముందు కొత్త బీమా కంపెనీకి దరఖాస్తుచేసుకోవాలి. ఒక వేళ మీరు మీ వివరాలని అందించిన 15 రోజులలోగా బీమా కంపెని తన నిర్ణయాన్ని తెలుపనట్లైతే, దానికి మీ దరఖాస్తును తిరస్కరించే హక్కు ఉండదు.
గ్రేట్ ! అది నాకు చాలా మంచి విషయం
గుర్తుంచుకోండి,ఈ బదిలీ అవకాశం ఫ్యామిలి ఫ్లోటర్ పాలసీలతో సహా సాధారణ బీమా కంపెనీలచే జారీచేయబడిన అన్ని వ్యక్తిగత ఆరోగ్య బీమా పాలసీలకు కు వర్తిస్తుంది.


Bima Bemisaal
ఫ్రీలుక్ పీరియడ్ గురించి రంజన్ తెలుసుకోవడం
ఓ ఆదివారం నాడు రంజన్ తన స్టడీ టేబుల్‌ను శుభ్రంచేస్తుండగా xyz ఇన్సూ్యరెన్స్ కంపెనీ నుండి వచ్చిన ఒక కవర్‌ని చూసాడు. అది 6 నెలల క్రితం తను కొన్న జీవిత బీమా పాలసీ. ఆనాడు ఏజంటు వివరించినప్పుడు స్కీము చాలా బావుందని భావించాడు.
రంజన్ పాలసీని తీసి చదివాడు. అది ఏజంటు తనకు తెలిపిన పాలసీ కాదని తెలుసుకుని దిగ్భ్రాంతి చెందాడు. ఇది పూర్తి విభిన్నమైన పాలసీ, తనకు చెప్పినదానికంటే దీర్ఘకాల పరిమితి గలది, ఇంకా అది రెగ్యులర్ ప్రీమియం పాలసీ, కాని ఏజంటు చెప్పింది మాత్రం సింగిల్ ప్రీమియం పాలసీ. మర్నాడు రంజన్ చేసిన మొదటి పని ఏంటంటే బీమా కంపెనీకి వెళ్ళడం.
చూడండి మీ ఏజంటు నాకు ఈ పాలసీని అమ్మాడు. నేను కావాలనుకున్నది ఇది కాదు. నేను దీన్ని తిరిగి ఇచ్చేయాలనుకుంటున్నాను. దయచేసి నా ప్రీమియంని తిరిగి ఇప్పించండి.
క్షమించండి. మేము ఈ పాలసీని వెనక్కితీసుకోలేము. నియమ నిబంధనల్ని చదువుకోవడానికి పాలసీ అందినప్పటి నుండి మీ దగ్గర 15 రోజుల సమయం ఉంటుంది దాన్నే ఫ్రీ లుక్ పిరియడ్ అంటారు. ఒక వేళ ఈ సమయంలో మీరు పాలసీ నియమని బంధనలతో ఏకీభవించకపోతే, నిబంధనల ప్రకారం మీరు పాలసీని తిరిగి ఇచ్చేసి ప్రీమియంను తిరిగి పొందవచ్చు.
నాకు తెలుసు నేను ముందుగా పాలసీని చదివి ఉండాల్సింది. అయితే నాకు వివరించింది ఒకటి ఇంకా నాకు అమ్మింది మరొకటి. నాకు తప్పుడు పాలసీని అమ్మారు.
ఒకవేళ మీకు అమ్మకం విషయంలో ఏదైనా ఫిర్యాదు ఉంటే దయచేసి కంపెని ఫిర్యాదుల విభాగాన్ని సంప్రదించి మీ ఫిర్యాదుని నమోదుచేయండి. ఏదిఏమైనప్పటికీ మేము మీకు ఓ విషయం చెప్పాలి. మీరు పాలసీ అందుకున్న తర్వాత దాన్ని చదివి అది మీరు కోరిందేనని నిర్ధారించుకోవాల్సిన బాధ్యత ఒ పాలసీ దారుగా మీమీదుంది. మీరు పాలసీ యొక్క నియమ నిబంధనలతో ఏకీభవిస్తున్నట్లు నిర్ణయించుకోవడానికి 15 రోజుల ఫ్రీలుక్ పిరియడ్ మీకు అవకాశం కల్పిస్తుంది. అలా కాని పక్షంలో ఈ కాల పరిమితిలో మీరు పాలసీని ఎప్పుడైనా రద్దు చేసుకోవచ్చు.
బీమా పాలసీలన్నిటికి ఫ్రీ లుక్ పిరియడ్ ఉంటుందా?
సర్, అన్ని జీవిత బీమా పాలసీలకు ఫ్రీలుక్ పిరియడ్ సౌలభ్యం ఉంటుంది. మరియు మూడు సంవత్సరాలు లేదా ఆ పైన కాలపరిమితి గల అన్ని ఆరోగ్య బీమా పాలసీలకు ఫ్రీ లుక్ పిరియడ్ ఉంటుంది.
గుర్తుంచుకోండి,మీరు పాలసీని అందుకున్నవెంటనే మీ బీమా పాలసీని పూర్తిగా చదివి అది మీరు కోరిందేనని నిర్ధారించుకోవాలి.


Bima Bemisaal
irda
రంజన్ ప్రపోజల్ ఫారంను నింపడం
రంజన్ దగ్గర మూడు జీవిత బీమా పాలసీలు ఇంకా ఓ మోటర్ ఇన్స్యూరెన్స్ పాలసీ ఉన్నాయి. ఆరోగ్య బీమా వల్ల లభించే భద్రత ప్రాధాన్యతను తెలుసుకుని xyz ఇన్స్యూరెన్స్ కంపెని ఏజెంటుని కలిసాడు.అతనికి ప్రపోజల్ ఫారం ఇచ్చి నింపమన్నాడు. రంజన్‌కు ఇదివరకెప్పుడూ ప్రపోజల్ ఫారం నింపినట్టు గుర్తులేదు.అతని ఏజెంటే ఎల్లప్పుడు ఆ పని చేసేసేవాడు.
ఈ ఫారం చదివేందుకు ఇంకా నింపేందుకు నా దగ్గర సమయంలేదు.దయచేసి నా కోసం నింపండి – ఎక్కడ సంతకం చేయాలో అని మాత్రమే నాకు చెప్పండి... ఫారాలు నింపడం చాలా కష్టమైన పని.
కాని సర్.ప్రపోజల్ ఫారాన్ని మీరే స్వయంగా నింపాలి. ప్రశ్నలను జాగ్రత్తగా చదివి జవాబుల్ని నిజాయితీగా రాయాలి.
చూడండి మీరు ఈ విషయాన్ని ఎందుకు నొక్కి వక్కాణిస్తున్నారో నా కర్థం కావట్లేదు, ఇదివరకెవ్వరూ నన్ను ఇబ్బంది పెట్టలేదు... బహుశా నేను నా మునుపటి ఏజెంటుకై వెదకాలనుకుంటా.
సర్, ఒక్క క్షణం ఊహించుకోండి. నేను ఈ ప్రశ్నలకు తప్పుడు సమాధానాలు ఇచ్చినా లేదా మీరు కోరుకున్న కవరేజిని కాకుండా వేరే దాన్ని ఎంపికచేసినా, క్లెయిము ఉత్పన్నం అయినప్పుడు నష్టపోయది మీరే కదా? తప్పుడు సమాచారం ఇవ్వడం అనేది తప్పుదోవ పట్టించడంతో సమానం ఇంకా అది మీ క్లెయిముకే ముప్పు కావచ్చు. అయితే నేను మీ పక్కన కూర్చుని ఫారం నింపడంలో మీకు సహాయపడగలను.
మొదటిసారి నాకు ఇటువంటి సలహా లభిస్తుంది. మీ నిజాయితీని నిజంగా కొనియాడుతున్నాను. ధన్యవాదాలు. నేను ఫారాన్ని చదివి ఇప్పుడే నింపుతాను.
రంజన్ ప్రపోజల్ ఫారాన్ని నింపాడు,ఇంకా అందులో అడిగిన సమాచారాన్ని ఏజెంటు ఎన్నటికి ఇవ్వలేకపోయేవాడని అర్థంఅయ్యింది. తనకున్న పాత పాలసీలన్నిటి ప్రపోజల్ ఫారాలను చదవాలని అతను నిర్ణయించుకున్నాడు.వాటిలోని ప్రశ్నలకు ఎలాంటి సమాధానాలు ఇవ్వబడ్డాయోనని కలతచెందాడు.
గుర్తుంచుకోండి, మీ బీమా ప్రపోజల్ ఫారాన్ని తప్పకుండా మీరే స్వయంగా నింపాలి.



Bima Bemisaal
రంజన్ లైసెన్సు గల మధ్యవర్తుల గురించి తెలుసుకోవడం
రంజన్ తన స్నేహితుడు మోహన్‌ను ఓ వారాంతంలో కలిసాడు.
హలో మోహన్,నీకో విషయం చెప్పాలి ఈ రోజు ఔత్సాహికుడైన ఓ వ్యక్తి నన్ను కలిసి నాకు కావలసిన జీవిత బీమా తో బాటు ప్రోత్సాహకాలు ఇంకా స్కాలర్‌షిప్పుల వంటివెన్నో ఇప్పిస్తానని వాగ్దానం చేశాడు. అది మంచి లాభసాటిగా అనిపిస్తోంది. నేను దాన్ని తీసుకోదలిచాను.
ఓ వ్యక్తి అని అంటే నీ ఉద్దేశ్యం ఏంటి రంజన్?అతను లైసెన్సు గల ఏజెంటు లేదా బ్రోకరేనా అని తెలుసుకున్నావా?
లేదు! నాకు కావలసిన పాలసీతోబాటు ప్రోత్సాహకాలు కూడా లభిస్తున్నప్పుడు నాకు ఇక వాటితో పనేముంది.
అవును అది ఎంతైనా అవసరం. మొదటిది ఇన్సూ్యరెన్స్ రెగ్యులేటరి అండ్ డెవలెప్‌మెంట్ అథారిటి (IRDA) చే లైసెన్సు పొందిన ఏజంటు లేదా బ్రోకరు ద్వారానే లావాదేవీలు జరపాలి. ఇంకా రెండవది ఇన్సూ్యరెన్స్ చట్టం 1938, సెక్షన్ 41 ప్రకారం నేరుగా లేదా మరేవిధమైన రిబేటు ఇవ్వడం చట్టరిత్యా నేరం అంతేకాదు అటువంటివాటిని స్వీకరించడం కూడా నేరమే. చట్టాన్ని గౌరవించే పౌరులుగా మనం అటువంటి ప్రలోభాలకు తలవంచకూడదు.
నేను నీతో ఏకీభవిస్తాను మోహన్. నేను అతని మాటల్లో పడిపోయాను.
రంజన్, నువ్వు మధ్యవర్తుల గురించి మరింత సమాచారం కొరకు కన్సూ్యమర్ ఎడ్యుకేషన్ వెబ్‌సైట్ www.policyholder.gov.in లో లాగ్ ఇన్ అయ్యి తెలుసుకోవచ్చు. ఈ వెబ్ సైట్ నుండి ఇన్సూ్యరెన్స్‌కు సంబంధించిన ఇతర వివరాల్ని కూడా పొందవచ్చు. పాలసీదారుల కొరకు హిందీ, ఇంగ్లీష్ ఇంకా ఇతర భారతీయ భాషల్లో బీమా వివరాలతో చిన్నపుస్తకాలు అందుబాటులో ఉన్నాయి.
ఈ వివరాలన్నీ చెప్పినందుకు థ్యాంక్స్ మోహన్. నేను వెబ్‌సైట్‌ను తప్పకుండా చూస్తాను.
లైసెన్సు గల బీమా మధ్యవర్తులతోనే లావాదేవీలు జరపండి. అనుమానాస్పద సంభాషకులతో తస్మాత్ జాగ్రత్త.



Bima Bemisaal
irda
రంజన్ సర్వేయర్ల గురించి తెలుసుకోవడం
నానాటికి పెరుగుతున్న ట్రాఫిక్‌లో తిరుగుతుండగా ఓ సాయంకాలం రంజన్‌కు ఓ భయంకరమైన అనుభవం ఎదురైయ్యింది, ఓ ట్రాఫిక్ కూడలిలో తన కారుని ఓ లారీ వెనుకనుండి గుద్దేసింది. ఎలాగోలా తన కారుని రోడ్డు పక్కకి తీసుకువచ్చాడు. అదృష్టవశాత్తూ అతని దగ్గర ఇన్స్యూరెన్స్ కంపెని వివరాలు ఉన్నాయి.
హలో సార్, నా పేరు రంజన్ ఇంకా నా దగ్గర మీ కంపెని లో తీసుకున్న 1234567 నంబరు గల మోటర్ ఇన్స్యూరెన్స్ పాలసి ఉంది. ABC 1234 రిజిస్ట్రేషన్ నంబరు గల నా కారుకు ప్రమాదం జరిగిందన్న విషయాన్ని నేను మీకు తెలియచేయాలి.
XYZ Insurance
ఇప్పుడు మీ వాహనం ఏ ప్రదేశంలో ఉంది ?
నేను రోడ్ నంబరు 5 లోని 4 వ ట్రాఫిక్ కూడలికి దగ్గర్లో ఉన్నాను. కారుని సర్వీస్ సెంటర్‌కి తోసుకుని వెళ్ధామనుకుంటున్నాను.
మిస్టర్ రంజన్ కారుని కదపొద్దని కోరుతున్నాను. మీ కారుని ఇంకా దానికి జరిగిన నష్టాన్ని చూడటానికి నేను ఒక సర్వేయర్‌ని పంపిస్తాను.
సర్వేయర్ ? ఎవరతను ఇంకా దీంతో అతనికేం పని ? నేను మీ తోనే సంప్రదిస్తాను. నేను మూడో వ్యక్తితో సంప్రదించదల్చుకోలేదు.
సర్, ఇన్స్యూరెన్స్ సర్వేయర్ అనేవాడు వాహనానికి లేదా బీమా చేయబడ్డ వేటికైనా జరిగిన నష్టాన్ని అంచనావేస్తాడు. మేము నియమించిన సర్వేయరు సర్వే చేసి మీ కారుకి జరిగిన నష్టాన్ని మాతరపున అంచనా వేస్తాడు.
కాని అతనికున్న అర్హతలేంటి? మూడో వ్యక్తి తీర్పు మీరెలా నమ్ముతారు? నాకు ఈ ఏర్పాటుపై నమ్మకంలేదు.
మిస్టర్ రంజన్, నేను మీకు ఒక విషయం చెప్పాలి, ఇన్స్యూరెన్స్ సర్వేయరు అనేవాడు జనరల్ ఇన్స్యూరెన్స్ వ్యాపారం తరపున సర్వేయర్‌గా పనిచేస్తూ నష్టాన్ని అంచనావేసే ఓ అధికారి. ఇతను ఇన్స్యూరెన్స్ రెగ్యులేటరీ అథారిటీ నుండి లైసెన్సు పొందుతాడు. కాబట్టి మేము పంపే సర్వేయరు తప్పనిసరిగా ఐఆర్‌డిఏ ద్వారా లైసెన్సు పొందిన వాడై ఉంటాడు. నేను అతని వివరాలు మీకు ఇస్తాను. మా కంపెనీ నుండి పొందిన అపాయింట్‌మెంట్ లెటర్ కూడా అతని దగ్గర ఉంటుంది.
ఓ అలాగా, అయితే మంచిదే. నేను ప్రమాదం జరిగిన ప్రదేశంలో అతని కోసం ఎదురు చూస్తాను. మీ తక్షణ సహాయానికి ధన్యవాదాలు.
గుర్తుంచుకోండి, ఇన్స్యూరెన్స్ సర్వేయర్లు ఐఆర్‌డిఏ నుండి లైసెన్సు పొందిన వృత్తినిపుణులు. వీరు ఇన్స్యూరెన్స్ సర్వేయర్స్ అండ్ లాస్ అసెసర్స్ (లైసెన్సింగ్, ప్రొఫెషనల్ రిక్వైర్‌మెంట్స్ అండ్ కోడ్ ఆఫ్ కండక్ట్) రెగ్యులేషన్స్ 2000 కులోబడి సర్వేయర్లుగా నష్టాన్ని అంచనా వేస్తారు.

Bima Bemisaal

# రంజన్  టెక్ సావి కావడం


రంజన్ వ్యాపార నిమిత్తం విదేశాలకు వెళ్ళాల్సివచ్చింది. ఇంకా అతను ప్రయాణ సన్నాహాల్లో బిజీగా ఉన్నాడు. ప్రయాణ తేదీ దగ్గరపడ్తోండగా ట్రావెల్ ఇన్సూ్యరెన్స్ చేయించుకోవలసిందిగా చెప్తూ అతని ప్రాణ స్నేహితుడు మోహన్ నుండి పిలుపు వచ్చింది.సమయం లేకపోవడంతో వెబ్‌సైట్ ద్వారా పాలసికి దరాఖాస్తు చేయాలని రంజన్ నిర్ణయించుకున్నాడు.









# రంజన్ నగదు రహిత సేవల గురించి తెలుసుకోవడం

జీవితం ఆశ్చర్యాలతో నిండి ఉంటుంది ఒక్కోసారి చెడ్డవి కూడా ఉంటాయి. క్రమంతప్పక మార్నింగ్ వాక్ చేసే రంజన్‌కు ఓ రోజు విధుల్లో ఉండగా హఠాత్తుగా గుండె నొప్పి వచ్చింది. హృదయరోగ చికిత్స నిపుణుని కలిస్తే మల్టిపుల్ బ్లాక్స్ ఉండటం వల్ల అతను బైపాస్ సర్జరీని సిఫారసు చేసాడు. ఇతను మోహన్‌ను కలవడానికి వెళ్ళాడు.




నగదు రహిత సేవలనేవి ఇన్స్యూరెన్స్ అందించే ఒక ప్రత్యేకమైన సర్వీసు, దీనిలో భాగంగా సంబంధిత హాస్పటల్ నుండి డిస్చార్జ్ అయ్యేటప్పుడు హాస్పటల్ బిల్లును చెల్లించాల్సిన అవసరంలేదు,ప్రొసీజర్ ప్రకారం సదరు ఇన్స్యూరెన్స్ కంపెనీయే నేరుగా బిల్లు చెల్లింపులు చేస్తుంది.
ఓ నాకు జ్ఞానోదయం కలిగించినందుకు థ్యాంక్స్,అయితే ఆ ప్రొసీజర్ ఏంటి ?
కంపెని వారిచే జారీచేయబడ్డ గుర్తింపు కార్డు లో మీ తృతీయపక్ష పాలనాధికారి (టిపీఏ) యొక్క వివరాలు ఉంటాయి. దయచేసి తక్షణమే టిపీఏ ని సంప్రదించండి. ఒకవేళ మీ దగ్గర గుర్తింపు కార్డ్ లేకపోతే బీమా కంపెనీ వారు ఒక్కోసారి పాలసీ నంబరు ఆధారంగా నగదు రహిత సౌకర్యాన్ని అందిస్తారు, దానికొరకు పాస్‌పోర్ట్/పాన్‌కార్డ్/వోటర్ కార్డ్ లను ధృవీకరణకు కోరతారు. గుర్తుంచుకోవాల్సిన విషయం ఏంటంటే ఈ నగదు రహిత సౌలభ్యం కంపెని వారి/ టిపీఏ నెట్‌వర్క్ హాస్పటల్స్ లోనే ఉంటుంది. నెట్‌వర్క్ హాస్పటల్స్ అంటే నగదు రహిత సేవలందించడంకోసం, ప్రత్యేక టిపీఏ తోడంబడిక కలిగిన ఆసుపత్రులు మాత్రమే
రంజన్ టిపీఏ ని సంప్రదించి నెట్‌వర్క్ హాస్పటల్స్ గురించి తెలుసుకున్నాడు.
TPA
హాస్పిటల్ సర్వీస్ డెస్క్ వద్దకు వెళ్ళండి ఇంకా మీరు వారి సూచనలను అనుసరించడం మర్చిపోకండి.
రంజన్ సర్జరీ విజయవంతమైయ్యింది.మోహన్ అతన్ని కలవడానికి వచ్చాడు.
నిన్ను మామూలుగా చూడటం ఆనందంగా ఉంది రంజన్
మోహన్, ఆరోగ్య బీమాలో క్యాష్‌లెస్ క్లెయిము గురించి సమయానికి మీరు చేసిన సూచనకు ధన్యవాదాలు. అయితే నాకు మరో సందేహం ఉంది, అత్యవసర పరిస్థితుల మాటేమిటి? యాక్సిడెంటు హార్ట్ యటాక్ మొదలైన వాటిల్లో ముందుగా టిపీఏ ని కలిసే సమయం ఉండదుకదా.
చికిత్స కొరకు బీమా చేయబడ్డ రోగిని హాస్పిటల్‌కి తీసుకెళ్ళవచ్చు ఇంకా కుటుంబసభ్యులు టిపీఏ ని సంప్రదించవచ్చు లేదా హాస్పిటల్ లోని హెల్ప్‌డెస్క్ వారికి ఐడి కార్డ్ వివరాలు ఇస్తే వారు టిపీఏ తో మాట్లాడి నగదు రహిత ఆమోదాన్ని పొందుతారు.
గుర్తుంచుకోండి, దాదాపు అన్ని ఆరోగ్య బీమా పాలసీలు క్యాష్‌లెస్ అంటే నగదు రహిత సౌకర్యాన్ని కల్పిస్తున్నాయి. డాక్యుమెంటేషన్ ఇంకా దానికి సంబంధించిన ప్రక్రియ గురించి పూర్తిగా తెలుసుకుని ఉండండి.

# ఈ సీరీస్ గురించి

ఈ సిరీస్ ఇన్స్యూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ (ఐఆర్‌డిఏ)చే మీకు సాధారణ వివరాలని అందించడానికి మాత్రమే తయారుచేయబడింది. ఇన్స్యూరెన్స్ పాలసీని మార్చడం లేదా నియమ నిబంధనల్ని ఉల్లంఘించగల వివరాలు ఉండవు.

పాలసీకి సంబంధించిన సమాచారానికై లేదా ఇంకేదైనా సాధారణ సమాచారానికై దయచేసి లైసెన్సు ఉన్న ఏజెంటుని, బ్రోకరుని లేదా ఐఆర్‌డిఏ లో నమోదు చేయబడ్డ బీమా కంపెనీని సంప్రదించండి.

బీమా క్రమబద్ధీకరణ మరియు అభివృద్ధి అధికారవర్గం

आई आर डी ए

irda

**INSURANCE REGULATORY AND DEVELOPMENT AUTHORITY**

*బీమా ప్రోత్సాహం. బీమా వినియోగదారుల పరిరక్షణ.*

**హెచ్చరిక**

ఈ సిరీస్ కేవలం మీకు సాధారణ వివరాలని అందిచండానికి మాత్రమే నిర్దేశించబడింది.మరియు పూర్తి వివరణలు విపులీకరించలేదు.ఇది అవగాహన కల్పించడానికి మాత్రమే ప్రారంభించబడింది కాని చట్ట పరమైన సలహాలను ఇవ్వడానికి నిర్దేశించబడింది కాదు.

Designed by Mindset

ఇన్స్యూరెన్స్ అనేది అభ్యర్థనకు సంబంధించిన విషయం.